ముస్లిం శ్మశానవాటికలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ముస్లిం శ్మశానవాటికలో వీధి దీపాల కోసం 20 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం శ్మశానవాటికలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. వీధి దీపాల ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రేవియార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీ మున్నా, ఖాజా, ఖాజామియా, షేక్ గౌస్, ఫిరోజ్, మహ్మద్‌గౌస్, ఖలీమ్, మహేష్, రాజుగౌడ్ పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

మాగంటి సునీతను గెలిపించండి

● కార్పొరేటర్ శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష ఓటర్లను కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఎర్రగడ్డ డివిజన్ శివాజీనగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు.



శివాజీనగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శిరీష

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా అందజేత

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా పత్రాలు అందజేసినట్టు ఆ పార్టీ నాయకుడు కిషోర్ బాబు తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన మధుసూదన్‌రావు ఈ ఏడాది ఆగస్టు 12న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయాన్ని కిషోర్‌బాబు టీడీపీ కార్యాలయంలో తెలియజేసి కుటుంబ వివరాలతో కూడిన పత్రాలను అందజేశారు. అతనికి పార్టీ సభ్యత్వం ఉండడంతో భార్య కృష్ణప్రియ బ్యాంక్ అకౌంట్‌లో రూ.5లక్షలు ప్రమాద బీమా డబ్బులను జమ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు కృష్ణప్రియ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

ఫతేనగర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నాంపల్లి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భరత్‌నగర్, బోరబండ రైల్వేస్టేషన్ల మధ్య శుక్రవారం రాత్రి బీదర్ నుంచి నర్సాపూర్ వైపుకు వెళ్తున్న రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు లోకో పైలెట్ రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చాడు. పోలీసు శనివారం ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వయస్సు 45-50 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఒంటిపై ఎరుపు, తెలుపు గళ్ల ఫుల్ షర్టు, బ్లాక్ జీన్స్ ప్యాంట్ ఉందని పోలీసులు తెలిపారు. గుర్తు పట్టలేని విధంగా తల ఛిద్రమైందన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ డిప్యూటీ స్టేషన్ మాస్టర్ పద్మావతి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి బంధువులు ఉంటే నాంపల్లి రైల్వే పోలీసు స్టేషన్ సంప్రదించాలని కోరారు.

‘బీసీలకు అడుగడుగునా అన్యాయం’

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దేశంలోని బీసీలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని బీసీ హక్కుల సాధనసమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్‌లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ధనుంజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఇంతవరకు కులగణన జరగలేదని, దేశంలో బీసీలకు మంత్రిత్వశాఖ లేదని అన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో, రాజకీయంగానూ రిజర్వేషన్లు కల్పించబడలేదన్నారు. ఇప్పటికైనా బీసీలు మేల్కొని ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు మరింత ఐక్యంగా ఉద్యమించాలని ధనుంజయ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథం, రాష్ట్ర సహాయ కార్యదర్శి యాదయ్య, బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపురాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, జంగయ్య, యాదయ్యగౌడ్, మనోజ్‌చారి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు

పోలీసు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్

భెల్‌కాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పోలీసు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పోలీసు చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తప్పుడు మార్గంలో వెళ్లి భవిష్యత్‌ను నాశనం చేసుకోకూడదని సూచించారు. మైనర్లు వాహనం నడపకూడదని, ఒకవేళ నడిపితే వాహనం సీజ్ చేస్తామన్నారు. విద్యార్థులు ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. నేరాల నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకుస్తోందన్నారు. మహిళలను వేధించడం, హింసించడం వంటివి చేయకూడదని చెప్పారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్ కుమార్‌ను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రవీందర్, సీఐ జగన్నాథ్, ఎస్ఐలు ప్రియదర్శిని, గోపరాజు, నారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



పోలీసు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శ్రీనివాస్

పూర్వీ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్నకార్పొరేటర్ శిరీష, సీఈవో నిఖితారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ముకుంద జ్యూవెలర్స్ నుంచి పూర్వీ పేరుతో వస్తున్న గోల్డ్ అండ్ డైమండ్ షోరూంను ప్రజలు ఆదరిస్తారని ఆ సంస్థ చైర్మన్ నరసింహారెడ్డి అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-4లో నూతనంగా ఏర్పాటు చేసిన పూర్వీ గోల్డ్ అండ్ డైమండ్ షోరూంను శనివారం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. 18 క్యారెట్స్‌తో కుందన్ గోల్డ్, డైమండ్ ఐటమ్స్ అందుబాటులోకి తేవడం అభినందనీయమని కార్పొరేటర్ అన్నారు. అనంతరం సీఈఓ నిఖితారెడ్డి మాట్లాడుతూ గతంలో ముకుంద జ్యూవెలర్స్‌లో గోల్డ్, సిల్వర్‌తో ఎంతో మందికి దగ్గర అయ్యామన్నారు. ఇక పూర్వీలో కూడా సరికొత్త కలెక్షన్స్‌తో ముందుకు వస్తున్నామని, ప్రజల ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని వారికి నచ్చే కలెక్షన్స్ ఇక్కడ ఉంటాయన్నారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 9 వరకు రూ.3లక్షలు కొనుగోలు చేసిన వారికి 500ఎంజీ గోల్డ్ కాయిన్, నవంబర్ 3లోపు ఇన్‌స్టాగ్రాంలో పూర్వీని ఫాలో అయి షోరూంకు వస్తే మొదటి 1000 మందికి 5 గ్రాముల సిల్వర్ కాయిన్ ఉచితంగా అందించనున్నట్టు నిఖితారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై రివ్యూలు నిర్వహించాలి

● సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): డీసీపీలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులపై నెలకొకసారి న్యాయనిపుణులతో కలిసి సమీక్షలు నిర్వహించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు. కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన రివార్డు మేళా కార్యక్రమంలో నిందితులకు గరిష్ఠ శిక్షలు పడేలా చర్యలు తీసుకున్న 18 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు, 27 విచారణ అధికారులు, 22 మంది కోర్టు సిబ్బందికి రివార్డులు అందజేశారు. అనంతరం సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ, కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులు నిబంధనల ప్రకారం పనిచేసి, నిందితులకు శిక్ష పడేలా ఆధారాలు సేకరించి భద్రపరచాలన్నారు. విచారణ అధికారులు దోషులకు కఠిన శిక్షలు పడేవరకు కేసు పురోగతిని గమనిస్తుండాలన్నారు. కార్యక్రమంలో ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ శైలజ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజాదేవి డీసీపీలు ముత్యంరెడ్డి, రితిరాజ్, కోటిరెడ్డి, రాజేష్, యోగేష్ గౌతమ్, సాయిశ్రీ, సాయిమనోహర్, రంజన్, రతన్‌కుమార్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. వంకాయ 35, టమాటా 23, బెండకాయ 52, పచ్చిమిర్చి 28, బజ్జిమిర్చి 35, కాకరకాయ 38, బీరకాయ 42, క్యాబేజీ 24, బీన్స్ 75, క్యారెట్ 65, గోబిపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 55, గోరుచిక్కుడు 55, బీట్‌రూట్ 45, క్యాప్సికం 45, ఆలుగడ్డ 26, కీర 20, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 18, కంద 55, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 45, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సమస్యల పరిష్కారానికి కృషి

● బీజేపీ నాయకుడు తిరుపతి యాదవ్

ఓల్డుబోయినపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి యాదవ్ అన్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో హనుమాన్‌నగర్‌లో శనివారం ఏర్పాటు చేస్తున్న వీధి లైట్ల ఏర్పాటును ఆయన పరిశీలించారు. డివిజన్‌లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, ఎంపీతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజు ముదిరాజ్, బాలరాజు, మల్లేష్, కృష్ణ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వీధి దీపాల ఏర్పాటును పరిశీలిస్తున్న తిరుపతి యాదవ్

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు శనివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమ:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు:సాయంత్రం 17:36

● ఫెన్సింగ్ కిట్ల పంపిణీ



మణిపూర్‌లో జరిగే జాతీయ అండర్-14 సబ్ జూనియర్ ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ క్రీడాకారులకు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు శనివారం ఫెన్సింగ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫెన్సింగ్ సంఘం చైర్మన్ లడ్డూయాదవ్, సహాయ కార్యదర్శి సందీప్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి)

'బీసీలకు అడుగడుగునా అన్యాయం'



సమావేశంలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దేశంలోని బీసీలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతుందని బీసీ హక్కుల సాధనసమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మేడ్చల్‌లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ధనుంజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ఇంతవరకు కులగణన జరగలేదని, దేశంలో బీసీలకు మంత్రిత్వశాఖ లేదని అన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో, రాజకీయంగానూ రిజర్వేషన్లు కల్పించబడలేదన్నారు. ఇప్పటికైనా బీసీలు మేల్కొని ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు మరింత ఐక్యంగా ఉద్యమించాలని ధనుంజయ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథం, రాష్ట్ర సహాయ కార్యదర్శి యాదయ్య, బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాపురాజు, ప్రధాన కార్యదర్శి కృష్ణ, జంగయ్య, యాదయ్యగౌడ్, మనోజ్ చారి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై సమీక్షలు నిర్వహించాలి

● సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి



కోర్టు అధికారులు, సిబ్బందికి రివార్డులు ప్రదానం చేస్తున్న సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్ సిటీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): డీసీపీలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులపై నెలకొకసారి న్యాయనిపుణులతో కలిసి సమీక్షలు నిర్వహించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు. కమిషనరేట్‌లో శనివారం నిర్వహించిన రివార్డు మేళా కార్యక్రమంలో నిందితులకు గరిష్ఠ శిక్షలు పడేలా చర్యలు తీసుకున్న 18 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు, 27 విచారణ అధికారులు, 22 మంది కోర్టు సిబ్బందికి రివార్డులు అందజేశారు. అనంతరం సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ, కేసు దర్యాప్తు చేస్తున్న అధికారులు నిబంధనల ప్రకారం పనిచేసి, నిందితులకు శిక్ష పడేలా ఆధారాలు సేకరించి భద్రపరచాలన్నారు. విచారణ అధికారులు దోషులకు కఠిన శిక్షలు పడేవరకు కేసు పురోగతిని గమనిస్తుండాలన్నారు. విచారణ అధికారులు, పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌ల మంచి పనితీరు కారణంగా 6 నెలల్లో 28 కేసులకు సంబంధించి 11 మందికి జీవిత ఖైదు, ఆరుగురికి 20 ఏళ్ల జైలు, మరో 8 మందికి 10ఏళ్ల జైలు, ముగ్గురికి ఏడేళ్ల జైలు శిక్ష పడిందన్నారు. రెండు విభాగాలు సమన్వయంగా పనిచేస్తూ ఇదే విధంగా పని చేయాలని సీపీ కోరారు. ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ, పోలీసు, ప్రాసిక్యూషన్ విభాగాల మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. రివార్డు మేళాలు అధికారులను ఉత్సాహపరుస్తాయని ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మజాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు ముత్యంరెడ్డి, రితిరాజ్, కోటిరెడ్డి, రాజేష్, యోగేష్ గౌతమ్, సాయిశ్రీ, సాయి మనోహర్, రంజన్, రతన్‌కుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోలీసు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్

ఖైల్‌కాలనీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పోలీసు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పోలీసు చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తప్పుడు మార్గంలో వెళ్లి భవిష్యత్‌ను నాశనం చేసుకోకూడదని సూచించారు. మైనర్లు వాహనం నడపకూడదని, ఒకవేళ నడిపితే వాహనం సీజ్ చేస్తామన్నారు. విద్యార్థులు ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. నేరాల నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన చట్టాలను తీసుకుస్తోందన్నారు. మహిళలను వేధించడం, హింసించడం వంటివి చేయకూడదని చెప్పారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్ కుమార్‌ను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రవీందర్, సీఐ జగన్నాథ్, ఎస్‌ఐలు ప్రియదర్శిని, గోపరాజు, నారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ముస్లిం శ్మశానవాటికలో వీధి దీపాల కోసం 20 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం శ్మశానవాటికలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. వీధి దీపాల ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రేవి యార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీమున్నా, ఖాజా, ఖాజా మియా, షేక్‌గౌస్, ఫిరోజ్, మహ్మద్‌గౌస్, ఖలీమ్, మహేష్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



షేక్‌పేటలో అభ్యర్థి సునీతతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సాయిబాబా

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

● పార్టీ నాయకుడు సాయిబాబా

రాయదుర్గం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు ఖాయమని పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. శనివారం షేక్‌పేట్‌లో అభ్యర్థి సునీతతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



షేక్‌పేటలో ప్రచారం చేస్తున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

● కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

రాయదుర్గం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఈ మేరకు షేక్‌పేట డివిజన్‌లో శనివారం బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలిసి కరపత్రాలను అందించి బీజేపీకి ఓట్లు వేసి దీపక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

భక్తి శ్రద్ధలతో లక్ష దీపోత్సవం

చందానగర్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో శనివారం లక్ష దీపోత్సవ వేడుకను భక్తి శ్రద్ధలతో వైభవంగా కొనసాగించారు. ఉదయం లక్ష్మీ గణపతి స్వామికి పంచామృతాభిషేకాలు, సాయంత్రం కల్యాణం నిర్వహించారు. అనంతరం మహిళలు దీపాలను వెలిగించారు.



హోప్ ఫౌండేషన్ సేవలు అమోఘం: సినీనటి రోహిణి

చందానగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): హోప్ ఫౌండేషన్ సేవలు అమోఘమని సినీ నటి రోహిణి కొనియాడారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయ నిర్మాణం కోసం రూ.50వేలను శనివారం ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొండ విజయ్‌కుమార్‌కు రోహిణి అందజేశారు. అలాగే పేద విద్యార్థుల చదువుకు రూ.10 వేలను అందజేశారు.



బీఆర్ఎస్‌లోకి మాజీ కార్పొరేటర్

చందానగర్: చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు.



విశ్రాంతి భవనానికి భూమి పూజ


గచ్చిబౌలి, (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ విభాగంలో భాగమైన 8వ బెటాలియన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది, ఏడీజీపీ సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు అమెరికన్ కాన్సలేట్‌కు 40 నుంచి 50మందితో భద్రత కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థ సహకారంతో భవనం నిర్మించనున్నారు. ఈ మేరకు శనివారం ఎంఈఐఎల్ డైరెక్టర్ సింధురాణి, ఏడీజీపీ సంజయ్ కుమార్ జైన్, అమెరికన్ కన్సులేట్ జనరల్ విలియమ్స్ ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ రామకృష్ణ, అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, రహేమాన్, పార్థసారథిరెడ్డి, రాంబాబు, సత్యనారాయణ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక ఏకాదశి

కార్తీక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం దేవాలయాల్లో నిత్య పూజలతో పాటు విశేష హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- భెల్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి)







జీడిమెట్ల పోలీసుల శ్రమదానం

జీడిమెట్ల, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీసులు శనివారం శ్రమదానం చేశారు. సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించి పోలీస్‌స్టేషన్ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. దాదాపు మూడు ట్రక్కుల చెత్తను తొలగించారు. శుభ్రం చేసి ప్రదేశంలో టెన్నిస్, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేసి సిబ్బందికి అందుబాటులోకి తీసుకొస్తామని సీఐ తెలిపారు.


పిచ్చిమొక్కలను తొలగిస్తున్న సిబ్బంది


అధికారులు కూల్చివేసిన అక్రమ నిర్మాణం


రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

● గండిమైసమ్మ, దుండిగల్ రెవెన్యూ ఆఫీసు ముందు బాధితుల ధర్నా

దుండిగల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మ, దుండిగల్ మండలం పరిధిలోని సర్వే నెంబరు 120లోని ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు శనివారం కూల్చి వేశారు. పేదలు ఇక్కడ ఇళ్లు నిర్మించుకొని ఐదేళ్లుగా నివాసమంటున్నారు. వారం రోజుల క్రితం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐలు, వీఆర్ఏలు జేసీబీల సహాయంతో మొత్తం 14 గదులను కూల్చి వేసి, అక్కడ ఉన్న రెండు కంటైనర్లను తొలగించారు. కూల్చివేతలను స్థానికులు పెద్ద సంఖ్యలో అడ్డుకొనేందు కు యత్నించగా, అధికారులు దుండిగల్ పోలీసుల సహాయంతో కూల్చి వేతలను కొనసాగించారు. కూల్చివేతలను నిరసిస్తూ బాధితులందరూ మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు వచ్చి ధర్నా నిర్వహించారు.

రోడ్డు, విద్యుత్, నీటి సదుపాయం ఎందుకు కల్పించారు?

● అధికారులను ప్రశ్నించిన బాధితులు

ఇక్కడ ఉన్నవన్నీ అక్రమ నిర్మాణాలే కథ అని బాధితులు అన్నారు. మా ఇళ్ల పక్కన 120/1లో కూడా ప్రభుత్వ భూమిలో 50 నిర్మాణాలను నిర్మించారు. వాటి జోలికి వెళ్ల కుండా కేవలం పేదలు నివాసం ఉంటున్న గదుల పైనే మీ ప్రతాపం చూపిస్తారా? అని ప్రశ్నించారు. తాము నివాసం ఉంటున్న గదులకు విద్యుత్ అధికారుల మీటర్లు ఇచ్చారు. మున్సిపల్ అధికారులు రోడ్డు వేశారు. తాగు నీటి సదుపాయం కూడా వచ్చింది. ఇప్పుడు అక్రమ నిర్మాలంటూ కూల్చడం ఏమిటని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, మీరు ఆక్రమించిన భూమి పూర్తిగా ప్రభుత్వానిది కాబట్టి కూల్చి వేశామని అధికారులు బాధితులకు చెప్పారు.

ట్యాంకర్ ఢీకొని విధి నిర్వహణలో ఉన్న ఏఎస్ఐ మృతి


ఏఎస్ఐ దేవీసింగ్

పేట్‌బషీరాబాద్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ఉన్న ఓ ఏఎస్ఐకి వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో కిందపడిపోయాడు. స్వల్ప గాయాలైన అతడికి ఫిట్స్ రావడంతో పోలీసులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండలం, జయరాంనగర్ తండాకు చెందిన ఆర్. దేవీసింగ్ (60) పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఏడాది కాలంగా ఏఎస్ఐగా పని చేస్తున్నాడు. ఇతను 1985 బ్యాచ్‌కు చెందిన వాడు. ఇతడికి భార్య భారతి, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరు మచ్చ బొల్లారంలో నివాస ముంటున్నారు. కొంపల్లి ప్రాంతంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో ప్రతీ శనివారం నిర్వహించే పరేడ్‌కు వెళ్లాడు. అక్కడ వాకింగ్ చేస్తున్న దేవీసింగ్‌ను వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. కింద పడిపోయిన అతనికి స్వల్పగాయాలయ్యాయి. అక్కడే ఉన్న ఏసీపీ బాలగంగిరెడ్డి, సీఐ విజయవర్ధన్‌లు దేవీసింగ్‌ను హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

ఫతేనగర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. నాంపల్లి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భరత్‌నగర్, బోరబండ రైల్వేస్టేషన్ల మధ్య శుక్రవారం రాత్రి బీదర్ నుంచి నర్సాపూర్ వైపుకు వెళ్తున్న రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్టు లోకో పైలెట్ రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చాడు. పోలీసు శనివారం ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వయస్సు 45-50 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఒంటిపై ఎరుపు, తెలుపు గళ్ల ఫుల్ షర్టు, బ్లాక్ జీన్స్ ప్యాంట్ ఉందని పోలీసులు తెలిపారు. గుర్తు పట్టలేని విధంగా తల ఛిద్రమైందన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్ డిప్యూటీ స్టేషన్ మాస్టర్ పద్మావతి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కాంగ్రెస్‌కు ఓటు వేయాలని మహిళను కోరుతున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో హన్మంత్‌రెడ్డి

దుండిగల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రంగారెడ్డిలతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు వాడల్లోని ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ పథకాలను ఓటర్లకు వివరించి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

పరికి చెరువులో అక్రమ నిర్మాణాలను అరికట్టాలి

● సీపీఐ నాయకుడు ఉమామహేష్

జీడిమెట్ల, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని సీపీఐ నాయకుడు ఉమామహేష్ ఆరోపించారు. హైడ్రా అధికారులు కూల్చివేసిన పరికి చెరువులో తిరిగి నిర్మాణాలు చేపడుతున్నారని, వీటిని అరికట్టాల్సిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. శనివారం పరికి చెరువు పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరికి చెరువులో సాగుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సభ్యులు సాయిపంతులు, పవన్, ప్రవీన్, బాబు, సహదేవ్‌రెడ్డి పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి


రోడ్డుపై పారుతున్న మురుగు రు

కుత్బుల్లాపూర్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ రింగ్ రోడ్డు నుంచి వాజ్‌పేయినగర్ వెళ్లే రోడ్డులో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రోజూ మ్యాన్‌హోల్స్ నుంచి మురుగు నీరు లీకవుతోంది. నిత్యం వ్యర్థ జలాలు రోడ్డుపై పారుతుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వారంలో 2,3 రోజులు మరమ్మతుల కోసం సిబ్బంది వచ్చి వెళ్తున్నారు కానీ, సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.


అంబేడ్కర్‌నగర్‌లో సంచరిస్తున్న కుక్కల గుంపు

కాలనీల్లో వీధి కుక్కల స్వైర విహారం

కుత్బుల్లాపూర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపూనగర్, పద్మానగర్, అంబేడ్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. అంబేడ్కర్ విగ్రహం నుంచి చెరుకుపల్లి కాలనీ వరకు గల రోడ్డుపైన, బాపూనగర్, పద్మానగర్ సరిహద్దు రోడ్డుపైన నిత్యం కుక్కలు గుంపులుగా తిరుగుతూ ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికుల వెంటపడి కరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. వీధి కుక్క ల కారణంగా పాఠశాలలకు వెళ్లొచ్చేందుకు విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీలోని సంబంధిత విభాగం అధికారులు స్పందించి తమ కాలనీల్లో కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని బాపూనగర్, పద్మానగర్, అంబేడ్కర్‌నగర్ బస్తీవాసులు కోరుతున్నారు.


నిందితుడిని చూపిస్తున్న పోలీసులు

గంజాయి విక్రేత అరెస్టు

పేట్‌బషీరాబాద్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గంజా యిని విక్రయిస్తున్న వ్యక్తిని మేడ్చల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి, అతడి వద్ద 850 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ నర్సిరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. ఒడిశాకు చెందిన బిట్టు బారిక్ (25) జీవనోపాధి కోసం రెండేళ్ల క్రితం మేడ్చల్‌కు వలస వచ్చాడు. కండ్లకోయలోని మల్లన్న కాలనీలో తన సోదరులతో కలిసి ఉంటున్న బిట్టు కొంత కాలంగా గంజాయి విక్రయిస్తున్నాడు. శనివారం కండ్లకోయలో బారిక్ గంజాయి అమ్ముతు న్నట్టు సమాచారం అందుకున్న ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీ సులు దాడి చేసి అతడి వద్ద నుంచి 850 గ్రాముల గంజాయిని, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడిలో ఎస్ఐ పవన్ కుమార్‌రెడ్డి, సిబ్బంది సత్తార్ ఉన్నారు.


దుండిగల్ మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ తదితరులు

'పార్కు స్థలాల కబ్జాపై చర్యలు తీసుకోండి'

దుండిగల్, నవంబరు1(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని కేవీఆర్ లేఅవుట్‌లో పార్కుల స్థలాల కబ్జాపై చర్యలు తీసుకొని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిజాంపేట కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శనివారం దుండిగల్ మున్సిపల్ కార్యాలయం అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కేవీర్ లేఅవుట్‌లో 100 కోట్లు విలువ చేసే పది పార్కుల స్థలం కబ్జా అయినా మున్సిపల్ అధి కారులు పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. అధికారులకు వినతి పత్రం ఇచ్చిన వారిలో అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, పాండు ఉన్నారు.



ఆత్మగౌరవ ర్యాలీకి తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడికి నిరసనగా శనివారం నగరంలోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి బాచుపల్లి ఎమ్మార్పీఎస్ నాయకులు తరలివెళ్లారు. ర్యాలీకి వెళ్లిన వారిలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ కమిటీ అధ్యక్షుడు ఏసుబాబు,విష్ణు, మహిళలు ఉన్నారు.

-దుండిగల్,నవంబరు 1 (ఆంధ్రజ్యోతి)

నేడు జగద్గిరిగుట్టలో సదర్

జీడిమెట్ల,నవంబర్1(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో ఆదివారం సదర్ ఉత్సవాలు నిర్వహించడానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, ఉత్సవ కమిటీ చైర్మన్ జెకె శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో సాయంత్రం భారీ ఎత్తున నిర్వహించే సదర్‌లో వివిధ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొంటారని శేఖర్‌యాదవ్ తెలిపారు.

నేడు 3కే రన్

పేట్‌బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం 6 గంటలకు ఐడీపీఎల్ డీమార్ట్ నుంచి కుత్బుల్లాపూర్ చౌరస్తా వరకు 3కే రన్ నిర్వహిస్తామని నిర్వాహకులు జల్దా లక్ష్మీనాథ్, చికిలీ మధుబాబు, కట్టె శ్రీకాంత్ తెలిపారు. యువత భారీ సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.